

ఘనంగా విజ్ఞాన్ స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశకి-మండపేట

స్థానిక ఆలమూరు రోడ్డులోని విజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిల్ నూని శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల సంస్కృత అధ్యాపకులు శ్రీనివాస్ ఆచార్యులు, డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్ అవసరాల మాధవరావు, మ్యాథమెటిక్స్ లెక్చరర్ సత్తి వీరెడ్డి, డిగ్రీ ఇంచార్జ్ కొప్పాక ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రైమరీ, హైస్కూల్ తరగతులలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

ఏ సీటు ఎవరికి..?

కొలిక్కి వచ్చిన కూటమి సర్దుబాట్లు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

రాష్ట్రంలోనే అత్యధిక శాసనసభ స్థానాలు కలిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో విపక్ష కూటమి సీట్ల సర్దుబాటు పూర్తయింది. ఏ స్థానంలో ఏ పార్టీ బరిలో ఉండాలనే దానిపై పంపకాలు కూడా చేసుకున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న టిడిపి మూడింట రెండొంతుల స్థానాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో బరిలో దిగబోతోంది. మొత్తం 21 స్థానాలకు 15 సీట్లలో ఆ పార్టీ పోటీ చేస్తుంది. మిగిలిన ఆరు స్థానాలకు 5 చోట్ల జనసేన అభ్యర్థులు, ఒకచోట బిజెపి బరిలో ఉంటాయి.

2014 ఎన్నికల్లో బిజెపి గెలిచిన రాజమహేంద్రవరం అర్బన్‌కు మరోసారి ఆ పార్టీ అభ్యర్థి పోటీ చేయబోతున్నారు. బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు ఇక్కడ నుంచి పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే బిజెపి అధిష్టానం నుంచి ఆయనకు సంకేతాలు వచ్చినట్టు చెబుతున్నారు. రాజమహేంద్రవరం పార్లమెంటు సీటు కూడా బిజెపి ఖాతాలో పడడంతో ఎంపీ స్థానం పరిధిలో ఒక అసెంబ్లీ సీటుకి బరిలో ఉండేందుకు అంతా సిద్ధం చేసుకున్నారు. అందుకు అనుగుణంగా రాజమహేంద్రవరం అర్బన్ సీటును బిజెపి తీసుకున్నట్టు చెబుతున్నారు. ఇక జనసేనకు ఐదు స్థానాలు దక్కాయి. మూడు పార్టీల కీలక నేతలు అమరావతిలో జరిపిన చర్చల తర్వాత ఎవరు ఎక్కడ బరిలో ఉండాలన్న దానిపై తాజాగా స్పష్టత వచ్చింది. దానికి తగ్గట్టుగా నియోజకవర్గస్థాయి నేతలకు కూడా సమాచారం అందిస్తున్నారు. దాన్ని బట్టి జిల్లాలో ఇప్పటికే ప్రకటించిన రాజానగరం, కాకినాడ రూరల్ స్థానాలతో పాటుగా జనసేన సిట్టింగ్ సీటు రాజోలులో కూడా ఆ పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారు. ఈ మూడు స్థానాలతో పాటు అమలాపురం, పిఠాపురం, రామచంద్రపురం స్థానాల్లో కూడా ఆ పార్టీ అభ్యర్థులు బరిలో ఉండే అవకాశం కనిపిస్తుంది. రామచంద్రాపురం కోసం టిడిపి కూడా పట్టుబడుతుంది. శెట్టిబలిజకు జిల్లాలో ఒక సీటు కేటాయించడం అనివార్యం కావడంతో టిడిపి ఆస్థానం కోసం గట్టిగానే ప్రయత్నిస్తుంది. అదే జరిగితే జిల్లాలో మరొక స్థానం జనసేనకు దక్కుతుందా లేక ఐదు సీట్లతో సరు పెట్టుకోవాల్సి వస్తుందా అన్నది స్పష్టత రావాల్సి ఉంది.

ఇక జనసేన బిజెపికి కలిపి ఆరు లేదా ఏడు స్థానాలు ఖాయం కావడంతో మిగిలిన 14 లేదా 15 సీట్లలో టిడిపి అభ్యర్థులు పోటీలో ఉంటారు. ఇప్పటికే తుని, జగ్గంపేట, పెద్దాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, మండపేట, అనపర్తి, రాజమహేంద్రవరం సిటీ స్థానాల్లో అభ్యర్థులను టిడిపి ఖరారు చేసింది. అయితే రాజమహేంద్రవరం సిటీ స్థానాన్ని ఇప్పటికే సిట్టింగ్ ఎంఎల్ఎ భర్త ఆదిరెడ్డి వాసుకు ఖరారు చేసింది. ఆయన ఇప్పటికే ప్రచారంలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో ఈ సీటను బిజెపికి కేటాయిస్తారా లేదా? అనేది సందిగ్ధంలో ఉంది. కాకినాడ సిటీ విషయంలోనూ టిడిపి భారీగా కసరత్తు చేస్తుంది. జిల్లాలో ఒక్క సీట్ అయినా మత్స్యకారులకు కేటాయించాల్సిన అవసరం ఉండడంతో మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పేరు ఖరారు చేసే అవకాశం ఎక్కువ ఉంది. పి.గన్నవరం అసెంబ్లీ సీటును మహాసేన రాజేష్‌కి కేటాయించినప్పటికీ రాజకీయంగా ఎదురైన సవాళ్లతో ఆయన్ను ఉపసంహరించాల్సి వచ్చింది. ఇక కందుల దుర్గేష్‌కు నిడదవోలు కేటాయించడంతో రాజమహేంద్రవరం రూరల్ స్థానంలో టిడిపి తరపున గోరంట్ల బుచ్చయ్య చౌదరికి సీటు ఖరారైంది.

టిడిపి లిస్టులో 8 స్థానాలకు అభ్యర్థులకు లైన్ క్లియర్ అయ్యింది. మిగిలిన ఆరు లేదా ఏడు సీట్లలో ఎవరికి అవకాశం వస్తుందన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. అందులో ప్రత్తిపాడు, కాకినాడ సిటీ, రామచంద్రపురం, పి.గన్నవరం, గోపాలపురం, కొవ్వూరు ఉన్నాయి. ఈ సీట్లలో ఇప్పటికే ఆశావాహులు పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నారు. అమలాపురం సీటు జనసేన ఖాతాలో పడితే ఆ సీటును ఆశిస్తున్న మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు పి.గన్నవరం సీటును కోరే అవకాశం ఉంది. ప్రత్తిపాడులో ఇప్పటికే వరుపుల రాజా భార్య సత్యప్రభ చురుగ్గా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆమె అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించే బలమైన వర్గం కూడా కనిపిస్తోంది. ఇక రామచంద్రాపురం సీటు కోసం ఆశావాహుల సంఖ్య ఎక్కువగానే ఉంది. దీంతో జిల్లాలోని అన్ని స్థానాల్లోనూ అభ్యర్థులు పోటీ చేసే స్థానాల వ్యవహారం ఒక కొలిక్కి రావడంతో నోటిఫికేషన్‌కు ముందే అభ్యర్థులను కూడా ఖరారు చేయనున్నారు.


సిఎఎ రాజ్యాంగ విరుద్ధం

బిజెపి సర్కారుపై పలువురి విమర్శ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎను మళ్లీ తెరపైకి తెచ్చింది. 2019 డిసెంబర్ 11న పార్లమెంటులో అప్రజాస్వామికంగా బిల్లును ఆమోదింపజేసుకుంది. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా నిరసనలు మిన్నంటాయి. దేశవ్యాప్తంగా ముస్లిములు వారికి మద్దతుగా ప్రగతిశీల శక్తులు నిరసనలను చేపట్టాయి. దీంతో వెనక్కి తగ్గిన బిజెపి ప్రభుత్వం నాలుగేళ్ల అనంతరం దీన్ని మళ్లీ తెరపైకి తీసుకొచ్చింది. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ప్రజల మధ్య చిచ్చురేపేందుకే మళ్లీ దీన్ని తెరపైకి తెచ్చిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మతోన్మాద బిజెపి ప్రభుత్వంతచో అంటకాగుతున్న టిడిపి, జనసేనలపై అసహనం వ్యక్తం చేస్తున్నాయి. సిఎఎ చట్టాన్ని అధికార వైసిపితో సహా టిడిపి, జనసేనలు కూడా వ్యతిరేకించాలని ముస్లిములు, ప్రజాస్వామ్య వాదులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నారు. ఈ అప్రజాస్వామికమైన రాజ్యాంగ విరుద్ధంగా చేపట్టిన సిఎఎ చట్టాన్ని రద్దు చేయాలంటున్న వారి మనోభావాలు వారి మాటల్లోనే...

దురుద్దేశపూర్వకంగా తీసుకొచ్చారు



ఇది సరైన యాక్ట్ కాదు. దురుద్దేశ పూర్వకంగానే ఒక మతంపై వివక్షత చూపుతూ, ఆ మతానికి వ్యతిరేకంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. మతపరమైన సిటిజన్ షిప్ ఇవ్వాలని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. కేంద్రం తీసుకొచ్చిన ఈ నోటిఫికేషన్‌పై మళ్లీ ఉద్యమాలు దేశవ్యాప్తంగా మొదలయ్యే అవకాశం ఉంది. చట్ట ప్రకారం దీనిని ఎదుర్కోవడానికి కషి చేస్తాం. మతతత్వ పార్టీ అయిన బిజెపితో ఈ రాష్ట్రంలోని టిడిపి, జనసేన జత కట్టడం సరైంది కాదు. దీన్ని ముస్లిం పెద్దలంతా వ్యతిరేకిస్తున్నారు. ఈ రాష్ట్రంలో టిడిపిలోనూ, జనసేన లోను కూడా ముస్లింలు కార్యకర్తలుగా ఉన్నారు. వారి మనోభావాలను గౌరవించి టిడిపి, జనసేన పార్టీలు కూడా సిఎఎను వ్యతిరేకించాలి. ప్రభుత్వం కూడా సిఎఎను వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ఎస్.ఏజాజుద్దీన్, అడ్వకేట్, జామియా మస్జీద్ అధ్యక్షుడు, కాకినాడ



ఓట్ల కోసం బిజెపి చేస్తున్న కుట్ర



ఓట్ల కోసం బిజెపి చేస్తున్న కుట్ర

సమాజంలో విద్వేషపూరిత చర్చ జరగాలని తద్వారా వేర్పాటువాద శక్తులను రెచ్చ గొట్టి రానున్న ఎన్నికల్లో ఓట్లు, సీట్లు పొందాలని బిజెపి చేస్తున్న కుట్ర ఇది. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ ఇతర దేశాల నుంచి స్వాతంత్ర్యం ముందు నుంచీ ఉన్న వారికి మన దేశంలో పౌరసత్వం ఇవ్వడానికి పెట్టిన చట్టానికి మతం రంగు పూయడం రాజ్యాంగ విరుద్ధం. టిడిపి, జనసేన, వైసిపిలు రాజ్యాంగ విరుద్ధమైన ఈ చట్టాన్ని వ్యతిరేకించాలి. లేదంటే వచ్చే ఎన్నికల్లో ఎదురు దెబ్బ తప్పదు.

- జవహర్ అలీ, ముస్లిం అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు

ప్రతి భారత పౌరుడూ వ్యతిరేకించాలి



ఆక్రమణ దారులను ప్రభుత్వం ఎప్పుడూ ఆహ్వానించడం జరగదు. కాని మతపరమైన కొలమానం అనేది మన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. 1947 తరువాత నుంచి మన దేశంలో మతం, కులం ప్రాంతం ఎన్నడూ ఆధిక్యం చూపకుండా ఉండాలని రాజ్యాంగం పేర్కొంది. అందరూ స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించింది. కానీ మత పరమైన ఆంక్షలతో వలసదారుల నిర్ధారిస్తామంటూ బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన సిఎఎ చట్టాన్ని ప్రతి భారత పౌరుడు వ్యతిరేకించాలి. లేదంటే రానున్న కాలంలో అందరూ కులాల వారీగా పౌరసత్వం నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఈ బిల్లుకు ఎవరు మద్దతు ఇచ్చినా వారు దేశ సౌభ్రాతత్వాన్ని సోదర భావాన్ని దెబ్బతీసినట్లే.

- హసన్ షరీఫ్, ముస్లిం ఆలోచనా పరుల వేదిక రాష్ట్ర కో కన్వీనర్

ప్రజల మధ్య చిచ్చు రగిల్చేందుకే...



శాంతియుతంగా జీవిస్తున్న దేశ ప్రజల మధ్య చిచ్చు రగిల్చేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ తీసుకొచ్చిన చట్టమే సిఎఎ. భవిష్యత్తులో ముస్లింలు, క్రైస్తవులు, దళితులను ఇబ్బందులకు గురి చేయడమే లక్ష్యంగా దీన్ని తీసుకొచ్చారు. ప్రజలకు అపకారం చేసే చట్టాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షం మద్దతు తెలపడం శోచనీయం. సిఎఎ చట్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వం ప్రకటన చేయాలి. ఇప్పటికైనా ప్రజలు మేలుకోవాలి. రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి, దానికి మద్దతు ఇచ్చే పార్టీలకు తగిన గుణపాఠం చెప్పారు. బిజెపికి, దానికి మద్దతిచ్చే పార్టీలకు ఓటు వేస్తే రాబోయే కాలంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

- నసీరుద్దీన్, జోనల్ అధ్యక్షుడు
అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్

మత ప్రాతిపదిక రాజ్యాంగ విరుద్ధం



భారతదేశం మత రహిత సెక్యులర్ పునాదులపై నిర్మించబడింది. కుల, మత, వర్ణ, వర్గ, భాష, లింగ భేదాలకు అతీతంగా ప్రతి భారతీయుడికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత విలువలు కలిగింది మన భారత రాజ్యాంగం. కానీ సిఎఎ ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రవేశ పెట్టడం రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగ అధికరణ 14,15, మరియు 25లను ఇది ఉల్లంఘిస్తుంది. రాజ్యాంగ ఆత్మ దాని మౌలిక స్వరూపానికి ఇది వ్యతిరేకం. ఒక వ్యక్తికి పౌరసత్వం కల్పించేందుకు మతం ఆధారంగా తీసుకోవడం సహేతుకం కాదు. ఏదేశంలో కూడా ఇలాంటి సంకుచిత చట్టాలు ఉండవు. ఈ బిల్లు అమలైతే పేద దళిత ముస్లిం వర్గాలకు చెందిన వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి అవసరమైన పత్రాలు సమర్పించడానికి వ్యయప్రయాసలకు గురికాక తప్పదు.

- కలీముల్లాఖాన్,
రాష్ట్ర అధ్యక్షులు, ఐడియల్ యూత్ మూమెంట్, ఆంధ్రప్రదేశ్

మహిళల సాధికారతే ధ్యేయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మహిళల ఆర్థిక సాధికారతే తమ ప్రభుత్వ ధ్యేయం అని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ పేర్కొన్నారు. నగర పంచాయతి పరిధిలోని కొండాలమ్మ చింత ప్రాంతంలో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం వైఎస్ఆర్ చేయూత పథక లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఎల్ఎ సతీష్ కుమార్ విచ్చేశారు. అనంతరం నాలుగో విడత చేయూత లబ్ధిదారులైన 17 ,785 మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.33,34,68,759 చెక్కును అక్క చెల్లెమ్మలకు అందజేశారు. కార్యక్రమానికి ముందు వైసిపి 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జెండాను ఎగురవేసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోలా గంగాభవాని (ముమ్మిడివరం) పాలెపు లక్ష్మీ(కాట్రేనికోన), మోర్త మిరియం జ్యోతి (ఐ.పోలవరం), జెడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శంకర రావు,నెలా కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


చేయూత చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ సతీష్


సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి అచ్యుత జానకి

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మండలంలో ప్రతి గ్రామంలోనూ మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి అన్నారు. వానపల్లి పాలెంలో మంగళవారం మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైపు లైను నిర్మాణానికి రూ.5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపిపి అచ్యుత జానకి శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, ఎంపిడిఒ కెవి.ప్రసాద్, ఇఒపిఆర్‌డి కెఎస్.గౌరీకుమారి, వైసిపి నాయకులు నల్లా నాయుడు, ఆది నారాయణ, సూర్య ప్రకాశరావు, రామకృష్ణ, భద్రం, దుర్గారావు, బుజ్జి వల్లభరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

వైసిపి తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. అన్ని గ్రామాల్లోనూ పార్టీ కార్యకర్తలు వాలంటీర్లు, సిబ్బందితో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తోంది. ఇంటింటికీ వైసిపి ప్రభుత్వం పేరిట కరపత్రాలను అందజేశారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో పార్టీ ఇన్‌చార్జిలు, నాయకులు,కార్యకర్తలు ప్రచారం చేశారు.


సదస్సులో పాల్గొన్న అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు

ఉపాధి ప్లాంటేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఆలమూరు

మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఉపాధి ప్లాంటేషన్ పై డివిజన్ స్థాయిలో గల ఫీల్డ్ అసిస్టెంట్ కు, టెక్నికల్ అసిస్టెంట్స్ కు మంగళవారం ఉపాధి ప్లాంటేషన్ మేనేజర్ ఎం. త్రినాధ్, ఎపిడి సత్యనారాయణ, ఎపిఎం ప్రసాద్ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఇందులో ముందుగా జరిగిన ప్లాంటేషన్ పై ఫీల్డ్‌అసిస్టెంట్‌ను వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాబోయే ఏడాదికి సంబంధించి నూతన ప్లాంటేషన్‌పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు.కార్యక్రమంలో ఆలమూరు, కపిలేశ్వరపురం, మండపేట మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి మెట్లు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'లో బ్లాక్ అండ్ వైట్ కలర్స్ డే

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్లో హెచ్‌ఎం .లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు రంగులపై అవగాహన కల్పించడంలో భాగంగా బ్లాక్ అండ్ వైట్ కలర్ డే సెలబ్రేషన్ మంగళవారం నిర్వహి ంచారు. విద్యార్థులు ప్రీ ప్రైమరీ దశలోనే అన్ని కలర్స్ గుర్తించి అవగాహన చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా డే అండ్ నైట్ ను ఉదాహరణగా చూపిస్తూ బ్లాక్ అండ్ వైట్ కలర్స్ తో పాటు ఆకర్ష ణీయమైన వస్తువులను విద్యార్థులకు చూపిస్తు న్నామని ఉపాధ్యాయులు తెలిపారు. రీజనల్ ఇంచార్జి నరేష్ ప్రీ ప్రైమరీ ఇంఛార్జి ప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పెదగాడవిల్లి లో ఇళ్ల పట్టాల పంపిణీ

ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పెదగాడవిల్లి లో మంగళవారం సర్పంచ్ గుద్దటి వెంకట మహాలక్ష్మి ఆధ్వర్యంలో జగనన్న ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత లబ్ధిదారులకు అందజేసి పేదల సంక్షేమానికి పాటుపడుతున్న సిఎం జగన్‌ను ఆశీర్వదించి మరో మారు సిఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు బీర రాంబాబు, తాళ్ల నారాయణమ్మ, పెయ్యల శ్రీలక్ష్మి, సచివాలయ కన్వీనర్ గుద్దటి నాగరాజు, ఎఎంసి డైరెక్టర్ నిమ్మకాయల కోటేశ్వరరావు, నాయకులు నిమ్మకాయల కాశి, పెయ్యల కొండబాబు, తాళ్ల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి బూత్ కమిటీల పనితీరుపై సమీక్ష

ప్రజాశక్తి-కొత్తపేట

స్థానిక టిడిపి కార్యాలయంలో కొత్తపేట బూత్ కమిటీ క్లస్టర్ల సమావేశం క్లస్టర్ ఇంచార్జ్ కంఠంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది. సమావేశంలో బూత్ కమిటీల పనితీరుపై సమీక్ష జరిపారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధిగా నియమితులైన ధర్నాల రామకృష్ణను కొత్తపేట టిడిపి సభ్యులు అభినందనలు తెలియజేసి సత్కరించారు. కార్యక్రమంలో కొత్తపేట టిడిపి నాయకులు బూత్ కమిటీ ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు

ప్రజాశక్తి-ఆత్రేయపురం


సార్వత్రిక ఎన్నికలు పురస్కరించుకుని మంగళవారం గ్రామాల్లో ఎలాంటి భయాందోళన వాతావరణం లేకుండా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు, సిఐఎస్‌ఎఫ్ కేంద్ర బలగాలు మీకు రక్షణగా ఉన్నాయని తెలిపే విధంగా ఆత్రేయపురం, ర్యాలీ గ్రామాల్లో కవాతు మంగళవారం నిర్వహించారు. రావులపాలెం రూరల్ సిఐ ఎం.రామ్ కుమార్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక శాతం పోలింగ్ నమోదయ్యేలా ప్రజలకు రక్షణ కల్పిస్తామని అన్నారు. పోలీసు అధికారులు, కేంద్ర బలగాల అధికారులు ఆత్రేయపురం, ర్యాలీ గ్రామాల ప్రజలకు భరోసా కల్పించేలా అవగాహన కల్పించారు.

ఓటు ప్రాధాన్యతపై అవగాహన

ప్రజాశక్తి -మామిడికుదురు.

ఓటు ప్రాధాన్యత ను వివరిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోనసీమ కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ నారియల్, భారత్ ప్రొడ్యూసర్స్ ప్రతినిధులు ఆధ్వర్యంలో మంగళవారం మామిడికుదురు, మాకన పాలెం గ్రామాల్లో ప్రదర్శ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలని అన్నారు. కార్యక్రమం లో నైనాల వేణుగోపాల్, వేగివెంకటేశ్వరరావు, యరుబండిలక్ష్మయ్య, నైనాల సత్య నారాయణ, ఎం.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'




ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం


అంబాజీపేట లో వైసిపి ఆవిర్భావ దినోత్సవంలో ఎంఎల్ఎ ,నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు

అమలాపురం గొల్లగూడెం సచివాలయం పరిధిలోని స్థానిక హైస్కూల్ సెంటర్లో పార్టీ పతాకాన్ని వైసిపి కార్యకర్తలు, నాయకులు మంగళవారం ఎగురవేశారు. పట్టణ పరిధిలోని అన్ని సచివాలయాల వద్ద ఆయా వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అమలాపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు ఫ్రూట్స్ అందజేశారు.అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, వైసిపి ఐటీ విభాగం అధ్యక్షులు తోరం గౌతం కుడిపూడి భరత్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా జగనిజం సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జగనిజం జిల్లా అధ్యక్షులు వైసిపి ప్రచారకమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా కిరణ్ కుమార్, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.**మండపేట** కేశవరం గ్రామంలో ఎంపిపి ఉండమట్ల వాసు, గ్రామ సర్పంచ్ పెదపాటి సత్యనారాయణమూర్తి సంయుక్త ఆధ్వర్యంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. వైఎస్ఆర్ చిత్రపటానికి ఎంపిపి, సర్పంచ్ తదితరులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉండమట్ల నాగ తులసి నారాయణరావు, కొప్పిరెడ్డి ప్రసాద్, గని శెట్టి సత్తిబాబు, పలుకూరి వెంకన్న బాబు, గండిమేను గోవిందు, సమతా పాపారావు, పెదపాటి సీతారాం తదితరులు పాల్గొన్నారు.**రామచంద్రపురం** పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ అబ్జర్వర్ "చింతలపాటి శ్రీనివాస రాజు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక వార్డు కౌన్సిలర్లు పట్టణ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ఏరియా ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్లు, పళ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాథం శెట్టి శ్రీదేవి, ఎంపిపి అంబటి భవాని, వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉప్పలగుప్తంలో వైసిపి జెండా స్థూపం వద్ద వైసిపి జెండాను జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. సర్పంచ్ లు యర్రంశెట్టి రామచంద్రరావు, పెయ్యల రాజ్ కుమార్, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** ఎపిని సంక్షేమానికి చిరునామాగా మార్చిన ఘనత వైసిపిదేనని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం వైసిపి ఆవిర్భావ దినో త్సవాన్ని నిర్వహించారు. అనంతరం మాచవరం సచివాలయం-4 నూతన భవనాన్ని ఎంఎల్ఎ ప్రారంభించారు తహశీల్దార్ కార్యాలయం నందు గంగలకుర్రు అగ్రహారం సంబంధించిన లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యుడు బూడిద వరలక్ష్మి, ఎన్.నాగరాజు, డి.సత్యమోహన్, మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్, పికె.రావు, వాకపల్లి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రపురంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బోస్ తదితరులు


అమలాపురంలో వైసిసి ఆవిర్భావ దినోత్సవంలో పార్టీ నాయకులు


కేశవరంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ శ్రేణులు

నేరాలు ఘోరాలు

పంటబోదెలో మృతదేహం

ప్రజాశక్తి - రాజానగరం

పంట బోదెలో గుర్తు తెలియని మృతదేహం లభించిందని ఎస్ఐ ఎస్.తులసీరామ్ తెలిపారు. మంగళవారం కోలంక కంటి నుంచి చోడవరం రహదారిలో బ్రాందీ షాప్ సమీపంలో పంట బోదెలో గుర్తు తెలియని మృతదేహం ఉందని రెవెన్యూ అధికారి సుబ్రహ్మణ్యం ఇచ్చిన సమాచారంతో సంఘటన ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. మృతుడు 35 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందని అన్నారు. సంఘటన ప్రాంతాన్ని సిఐ శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

వేధింపుల కేసులో ఏడేళ్ల జైలుశిక్ష

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట మండలానికి చెందిన బాలికపై వేధింపుల కేసులో నిందితుడు చెప్పిడి అర్జున్ కు పోక్సో(కాకినాడ)7 సంవత్సరాలు జైలు శిక్ష రూ.11 వేలు జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పినట్లు ఎస్ఐ కె.చిరంజీవి తెలిపారు. ఎస్ఐ చెప్పిన వివరాల ప్రకారం.. 2020 జూలై 2 న బాలికను వేధిస్తూ ఫొటోలు మార్ఫింగ్ చేసి ప్రేమిస్తున్నానని వేధిస్తూ చంపుతానని బెదిరించినట్లు నిందితుడు అర్జున్ పై అప్పటి ఎస్ఐ ఎస్.కె.జానీ బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితుడుని రిమాండ్ కు పంపించారు. జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ పర్యవేక్షణలో కాకినాడ కోర్టులో ట్రయిల్ జరపగా పిపి పితాని శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరుపున వాదనలు వినిపించారు. వాదోపవాదనలు అనంతరం నేరం రుజువు కావడంతో జడ్జి ఎల్..వెంకటేశ్వరరావు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్ఐ తెలిపారు.

గోల్డ్ చైన్ రికవరీ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

చోరీ కేసులో బంగారం చైన్ ను రికవరీ చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించామని ముమ్మిడివరం ఎస్ఐ డి.సురేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇవి.. మండలంలోని కొత్తలంక గ్రామానికి చెందిన కోళ్ల సత్యవతి గత నెల 28న పని మీద వేరే ఊరు వెళ్లి, తిరిగి ఇంటికి వెళ్లేందుకు బందరు పాలెం వద్ద వేచి ఉంది. ఈసమయంలో ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్ పై వచ్చి ఆమె మెడలో రెండు కాసుల బంగారు చైను లాక్కొని పారిపోయారు. దీనిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మంగళవారం ముమ్మిడివరం ల్యాంప్ కళాశాల వద్ద గల వై జంక్షన్ వద్ద వాహనాల చెక్కింగ్ నిర్వహిస్తుండగా నిందితులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా పొన్నమండ సుబ్బరాజు, గాడి శివ నాగరాజు లను అదుపులోకి తీసుకుని విచారించారు. వారి నుంచి చోరీ చేసిన బంగారు వస్తువులను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

స్కూల్ బస్సు ఢీకొనడంతో వ్యక్తి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రయివేటు స్కూల్ బస్ ఢీకొనడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గోపాలపురం బిసి కాలనీకి చెందిన చింతపల్లి రాంబాబు పరమేశ్వర బయోటెక్‌లో కూలీగా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం యథావిధిగా ద్విచక్ర వాహనంపై కంపెనీకి బయలుదేరాడు. గోపాలపురం శివారు గుడ్డిగూడెం రోడ్డు వద్ద ఉన్న దుర్గమ్మ తల్లి గుడి వద్దకు వచ్చే సరికి వెనుక నుంచి స్కూల్ బస్సు వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో రాంబాబు కుడికాలు నుజ్జునుజ్జయ్యింది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. బాధితుని రాజమహేంద్రవరంలో ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారన్నారు.

10 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - కడియం

మండలంలో జేగురుపాడులో సారా విక్రయ దుకాణాలపై కడియం సిఐ బి.తులసీధర్ ఆధ్వర్యంలో ఎస్ఐ టి.కృష్ణసాయి సిబ్బందితో మంగళవారం దాడులు నిర్వహించారు. గ్రామంలో సారా అమ్ముతున్న నిచ్చెనకోళ్ల వెంకట రమణను అరెస్టు చేశారు. అతని నుంచి 10 లీటర్లు సాంను స్వాధీనం చేసుకున్నా మన్నారు. నిందితురాలిని అరెస్టు చేశామని తెలిపారు. కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచామన్నారు.

ప్రయివేటు స్కూల్ బస్సు బోల్తా

ప్రజాశక్తి-కడియం

మండలంలోని కడియపులంక పంచాయతి పరిధిలో వెంకాయమ్మ పేట గ్రామంలో మంగళవారం ఉదయం విద్యార్థులతో వెళ్తున్న ప్రయివేటు స్కూల్ బస్సు అదుపుతప్పి నర్సరీ మొక్కల్లో బోల్తాపడింది. వెంటనే స్థానికు స్పందించి బస్సు అద్దాలు పగులగొట్టి విద్యార్థులను బయటకు తీశారు. ఇరువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల కారణం తెలియాల్సి ఉంది. ప్రమాద సమయంలో బస్సులో 15 మంది విద్యార్థులు ఉన్నారని స్థానికులుత ఎలిపారు. ప్రమాదానికి గురైన బస్సును సంఘటనా స్థలం నుంచి హడావుడిగా స్కూల్ యాజమాన్యం తరలించింది.

'సిద్ధం' సభతో వైసిపి అభాసుపాలు

ప్రజాశక్తి-రాజోలు

మేదరమెట్లలో ఈ నెల 10వ తేదీన జరిగిన 'సిద్ధం' 4వ సభకు 15 లక్షల మంది వస్తారని వైసిపి ప్రచారం చేసుకోగా.. ఈ సభ అభాసుపాలైందనిని టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ విమర్శించారు. పొదలాడలోని తన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేదరమెట్లలో సిఎం జగన్ నిర్వహించింది సిద్ధం సభ కాదని అదొక మయసభ అని ఎద్దేవా చేశారు. మేదరమెట్ల సిద్ధం సభలో ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా చూపారన్నారు.

'చంద్రబాబుపై అక్రమ కేసులు సిఎం జగన్ కుట్రే'

ప్రజాశక్తి-రాజోలు

టిడిపి అధినేత చంద్రబాబుపై అక్రమ కేసుల నమోదు సిఎం జగన్ కుట్రలో భాగమేనని టిడిపి పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ ఆరోపించారు రాజోలులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధానిలో అసైన్డ్ భూముల కేసులో చంద్రబాబు తదితరులపై ఛార్జిషీట్ నమోదు చేయడాన్ని తప్పుబట్టారు.

మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి అమలాపురం

మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా తెలిపారు. మంగళవారం ఒఎన్‌జిసి పైపులైన్ డ్రిల్లింగ్ పనుల ద్వారా మత్స్య సంపదకు నష్టం వాటిల్లి జీవనోపాధులు కోల్పోయిన మత్స్యకారులకు వరుసగా ఐదో విడత నష్ట పరిహారంగా కాకినాడ జిల్లా , డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు సంబంధించి జీవనోపాధులు కోల్పోయిన 23,458 మంది మత్స్యకార లబ్ధిదారులకు రూ.161.86 కోట్లను నష్టపరిహారంగా వర్చువల్ విధానంలో తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంగ పుత్రులు అభ్యున్నతికి వలసలు నివారించ డానికి వీలుగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. తెలిపారు. ఒఎన్‌జిసి పైపులైన్ల ద్వారా జీవనోపాధులు కోల్పోయిన మత్స్యకారులకు నెలకు రూ.11,500 చొప్పున 6 నెలలకు గాను ఒక్కొక్క లబ్ధిదారునికు రూ.69,000 చొప్పున సీఎం జగన్ లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడంతో మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారన్నారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఏడు సముద్ర తీర మండలాలకు చెందిన16,408 మత్స్యకార కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.69 వేలు చొప్పున సుమారుగా రూ.113 కోట్ల మేర నిధులు చెల్లించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 25శాతం గ్యాస్ మన రాష్ట్రం నుండే సరఫరా ఆవుతోందన్నారు. సుమారు 24 వేల మంది మత్స్యకారులు మత్స్య కార భరోసా ద్వారా లబ్ధి పొందుతున్నార న్నారు. ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ చట్టసభల్లో కూడా మత్స్య కార సమాజానికి ప్రాతినిధ్యం కలిపిస్తూ పెద్దపీట వేశారన్నారు. మత్స్య ఉత్పత్తుల ఎగుమ తులకు మరింత ఊత మిచ్చేందుకు పోర్టుల నిర్మాణ పనులు జరుగు తున్నా యన్నారు.. బైరవ పాలెంకు చెందిన లబ్ధిదారు మహిళ నారాయణమ్మ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమ కార్యక్రమాలను అందించడం జరుగుతుందని రూ.4000 ఉన్న మత్స్యకార భరోసాను రూ.పదివేల పెంచారని తెలిపింది. కార్యక్రమంలో పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, హితకారిణి సమాజం ఛైర్మన్ కాశీ బాల ముని కుమారి, దశ్యకళల అకాడమీ చైర్మన్ కె.సత్య శైలజ, వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు, మత్స్యకారులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు

ఓపెన్ ఇంటర్, టెన్త్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

ప్రజాశక్తి అమలాపురం

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా నిర్వహించబడుతున్న ఓపెన్ ఇంటర్, టెన్త్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను మంగళవారం ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు. సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ ఇంటర్, పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఈనెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు మధ్యా హ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు శాంతి యుత వాతావర ణంలో క్రమబద్ధం గా నిర్వహించడం కోసం వివిధ విభాగాల నుండి అధికారుల కు విధులు బాధ్యతలు కేటాయించామన్నారు. జిల్లావ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు నిర్వహణకు ఐదు పరీక్ష కేంద్రాలు, ఇంటర్ పరీక్షల నిర్వహణ కొరకు 17 కేంద్రాలు, 22 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిని సమన్వయంతో ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.

బిజెపిని ఓడించాలని దళిత సంఘాల పిలుపు

ప్రజాశక్తి-మామిడికుదురు

రాజ్యాంగాన్ని మార్చేస్తామన్న భారతీయ జనతాపార్టీని ఓడించాలని దళిత సంఘాల నేతలు పిలుపునిచ్చారు. మామిడికు దురులో మంగళవారం రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ భూపతి వెంకటపతి ఇంటి వద్ద దళిత సంఘాల నేతల సమావేశం నల్లి శ్రీనివాస్ అధ్యక్షుతన జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా దళిత చైతన్య వేదిక, మాల మహానాడు, ఎమ్ఆంపిఎస్, దళిత హక్కుల పోరాట సమితి, దళిత గిరిజన అదీవాసి సంఘాలు నాయకులు బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడా లంటూ పిలుపిచ్చారు. త్వరలోనే తదుపరి కార్యాచరణ నిమిత్తం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటిం చారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొంతు మణిరాజు, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు కలిగితి పళ్ళం రాజు, దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, దళిత హక్కుల పోరాట సమితి కన్వీనర్ దేవ రాజేంద్రప్రసాద్, దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త బత్తుల జనార్ధనారావు, దళిత గిరిజన అదీవాసి సంఘ రాష్ట్ర కన్వీనర్ చిలకపాటి శ్రీధర్, అంబేడ్కర్ యువజన సంఘ ప్రధాన కార్యదర్శి మట్టా సత్తిబాబు నాయకులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో 'ఎస్‌వి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

స్థానిక శ్రీ వెంకటశ్వరా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు 2వ సంవత్సరం 3వ సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభ చూపారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ సోమవారం విడుదల చేసిన ఫలితాల్లో తమ విద్యార్థులు టాపర్లుగా నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ కెఎస్‌విఎన్. మనోహర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్‌సి కంప్యూటర్ చదువుతున్న జె.కీర్తి 9.5 జిపిఎతో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచిందన్నారు. ఎస్‌కె.బేగం 9.3 జిపిఎ, డి. పావని 9.1 తో రెండు, మూడు స్థానం లో నిలిశారు. వీరితో పాటు మరో 20 మందికి 9.0 నుంచి 9.5 జిపిఎలతో ప్రతిభ కనబరిచారని అన్నారు. కళాశాలలో జరిగిన అభినందన సభలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్.నరసింహరావు, ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఎఒ కరాటం ప్రవీణ్, డాక్టర్ హేమవిజిత, ఎండీ శ్రావణ్ దిలీప్, అధ్యాపకులు వరప్రసాద్, జాన్ పాల్, శ్రీనివాస్, వెంకటేశ్, సంసోన్, సూర్య కుమారి, దివ్యా, ప్రసన్న, శ్రీలక్ష్మి,సత్య తదితరులు విద్యార్థులను అభినందించారు.

మోడరన్ కళాశాల విద్యార్థులు..

రామచంద్రపురం నన్నయ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ థర్డ్ సెమిస్టర్ ఫలితాల్లో మోడరన్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ జివి.రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9.9 నుండి 9 గ్రేడ్ పాయింట్స్ మధ్య తమ విద్యార్థులు 14 మంది అత్యుత్తమ గ్రేడ్ పాయింట్స్ సాధించి యూనివర్సిటీ టాపర్స్ గా నిలవడం హర్షణీయమని ఆయన అన్నారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం గల తమ విద్యార్థులు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపడానికి ప్రత్యేకమైన అకడమిక్ ప్లాన్ ను తాము అమలుజేయడమే కారణం అని అన్నారు. విజేతలను డిగ్రీ అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి. డిగ్రీ అధ్యాపక బందం అభినందించారు.

హైకోర్టు ఆదేశించినా తొలగించని ఆక్రమణలు

- కలెక్టర్‌కు ఆర్‌డిఒ ఫిర్యాదు
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

ప్రజాశక్తి-రామచంద్రపురం


తోటపేటలో ఆక్రమణదారుల అక్రమ కట్టడాలు

మండలంలోని తోటపేట గ్రామంలో గరగ వీరవేణి తను నివాసానికి ఆనుకొని పంచాయతీ పోరంబోకు భూమిని కొందరు ఆక్ర మించుకున్నారని అన్నారు. తనకు బయటకు రావడానికి కూడా దారి లేకుండా మూసివేశారని ఆక్రమణలు తొలగించాలని హైకోర్టు ఆదేశించిన అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇంటి చుట్టూ ఉన్న భూమిలో కొండమూరి రాఘవ, సింగం లక్ష్మి, కేసన లక్ష్మి అనే ముగ్గురు పోరంబోకు భూమి ఆక్రమించుకొని తనకు బయటకు రాకుండా ఇల్లు నిర్మించుకున్నారని అన్నారు. దీనిపై 2019లో తాను హైకోర్టును ఆశ్రయించానని ఆమె 'ప్రజాశక్తి' దినపత్రికకు తెలిపారు. వెంటనే ఆక్రమం తొలగించాలని హైకోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ గ్రామపంచాయతీ కార్యదర్శి ఇప్పటివరకు దాన్ని అమలు చేయలేదన్నారు. మళ్లీ దీనిపై జిల్లా కలెక్టర్:కు, రామచంద్రపురం ఆర్‌డిఒకు ఫిర్యాదు చేశానని హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరానని ఆమె వివరించారు. అయినప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు అలసత్వంతో ఆక్రమం తొలగించలేదని దీనితో తాను ఇంట్లోంచి బయటకు రావడానికి కూడా వీలు లేకుండా పోయిందని దీనివల్ల పలుమార్లు గొడవలు జరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణదారులకు జగనన్న కాలనీలో స్థలాలు మంజూరు చేశారని అయినప్పటికీ ఆక్రమణలు తొలగించడం లేదని వీర వేణి తెలిపారు. ఎప్పటికైనా పంచాయతీ అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని వీర వేణి కోరుతున్నారు. దీనిపై గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కరలక్ష్మిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె అందుబాటులో లేరు. దీనిపై మళ్లీ మంగళవారం ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశామని ఆయన చర్యలు చేపట్టాలని గ్రామ కార్యదర్శి కి ఆదేశాలు ఇచ్చారని 'ప్రజాశక్తి'కి వీర వేణి తెలిపారు.


ఆక్రమణ స్థలాల్లో మళ్లీ నిర్మాణం చేపట్టిన ఆక్రమణదారులు

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత: మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్


పేరూరులో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి

రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. మంగళవారం అమలాపురం మండలం పేరూరు గ్రామంలో మంత్రి అధ్యర్యంలో జరిగిన అభివృద్ధి పనులను సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్ అధ్యక్షతన ప్రారంభించారు. కార్యక్రమంలో అమలాపురం మండల అధ్యక్షులు కుడుపూడి భాగ్యలక్ష్మి , మార్కెట్ కమిటీ ఛైర్మన్ దంగేటి డోలామణి రుద్ర, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రాంగోపాల్, నృత్యకళా ఛైర్మన్ కుడుపూడి సత్యశైలజ భారత్ భూషన్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక మండల పరిధిలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మంత్రి పినిపే విశ్వరూప్‌ప్రారంభించి శంకుస్థాపన, భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు సమకూర్చడం అభినందనీయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం



విద్యార్థులకు కెమిస్ట్రీ పాఠ్యపుస్తకాల పంపిణీ

విద్యార్థుల లక్ష్య సాధనకు అవసరమైన పాఠ్యపుస్తకాలను అధ్యాపకుడు సమకూర్చడం అభినందనీయంమని ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్ ప్రభాకర్ అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డా.ఎంజిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం సైన్స్ విద్యార్థులు కెమిస్ట్రీ పాఠ్యపుస్తకాలు లేక చదువులో వెనుకబడుతున్నారని గుర్తించారు. వీరికి అవసరమైన పాఠ్య పుస్తకాలను కెమిస్ట్రీ అధ్యాపకుడు డాక్టర్ సి.చిన సత్యనారాయణ సొంత ఖర్చులతో కొనుగోలు చేసి మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

'చేయూత'తో మహిళలకు ఉపాధి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం


సిఎం జగన్ చిత్రపటానికిక్షీరాభిషేకం చేస్తున్నసర్పంచ్ ఊర్మిళాదేవి

సిఎం జగన్ అందిస్తున్న చేయూత పథకం ద్వారా గ్రామాల్లో మహిళలకు ఉపాధి కలుగుతుందని సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి అన్నారు. విలసవిల్లి పంచాయతీలో మంగళవారం మహిళా లబ్ధిదారులకు చేయూత పథకంను సర్పంచ్ ఊర్మిళాదేవి అందజేశారు.తమ పంచాయతీలో చేయూత పథకం ద్వారా ఒక్కో మహిళకు ఏడాదికి రూ.18,750 చొప్పున 207 మంది మహిళలకు ఏటా లబ్ధి చేకూరిందని సర్పంచ్ ఊర్మిళ దేవి తెలిపారు. కతజ్ఞతగా సిఎం జగన్ చిత్రపటానికి సర్పంచ్ ఊర్మిళా దేవి చేయూత పథకం లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, వైసిపి నాయకులు పుత్సల ఏసు,బళ్ల నాగ సతీష్,కోలా ఏసు, అడబాల సురేష్,ఆశపు బుజ్జి, ముత్యాల వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి దాసరి కష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-మండపేట

గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ కపిలేశ్వరపురం ప్రాజెక్టు సిడిపిఒ గజలక్ష్మి అన్నారు. మంగళవారం మండపేటలో నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భిణులు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పిల్లలు ఆరోగ్యకరంగా పుడతారని అన్నారు. అనంతరం కాలనీలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సింహాచలంసింహాచలం జానకి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు. మండలంలోని కేశవరం గ్రామంలోని దేవుడు తాళు కాలనీలోని 281 అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అధిక పోషక విలువలు గల మిల్లెట్లపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వాటిని వాడేందుకు ప్రోత్సహించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పి.సునీత అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు టి.ఇందిరా, కె.విమల రాణి, ఎంవి .రత్నం, జి.శేషవేణి ఆశా కార్యకర్తలు జి. శిరీష, పలువురు వార్డు మెంబర్లు, పలువురు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

అవిడిలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-కొత్తపేట


పాల్గొన్న సత్యానందరావు

అవిడి గ్రామంలో టడిపి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపిల ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గంటి హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పేదల ఇండ్ల స్థలాల మెరక పేరు చెప్పి వైసిపి నేతలు రూ. కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ, మండలం మరియు అవిడి గ్రామ టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు యువత, మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి-ఆలమూరు


శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ లావణ్య కుమార్ రాజా

మండల కేం ద్రం లో సచివాలయం-1లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా అధ్యక్షతన ఎంపిడిఒ ఎ.మేరీ రోజ్ అధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక వైద్యాధికారులు పి.భవాని శంకర్, డి.సువర్చాల, నేత్ర వైద్య నిపుణురాలు పి.శ్రీలక్ష్మి పాల్గొని 360 మంది రోగులకు వైద్య సేవలు అందించి 105 రకాల మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సిహెచ్ఒ పి.రాధాకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ ఎవి.రాజా, సూపర్‌వైజర్ ఎం.శ్రీనివాసరావు, హెల్త్ విజిటర్ పి.ఉమా, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అమలాపురం

తమ వార్డులో పేదలకు పట్టాలు పంపిణీ కార్యక్రమం తమకు తెలియకుండా, తమను అగౌరవపరిచాలనే నిర్వహించారని అమలాపురం 2,3,4 వార్డులకు చెందిన కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు మంగళవారం ఫిర్యాదు చేశారు. అమలాపురం పురపాలక సంఘానికి సంబంధించి 2వవార్డు సచివాలయం పట్టాల పంపిణి కార్యక్రమం12న అని చెప్పి 11న కార్యక్రమాన్ని పూర్తి చేసారన్నారు. ఇళ్ల పట్టాలు పంపిణీలో నిర్లక్ష వైఖరి కనపరిచిన 2వ వార్డు సచివాలయ సిబ్బంది పై తగు చర్యలు తీసుకోవాలని, ఇలాంటివి పునరావతం కాకుండా చూడాలని 2,3,4 వార్డులకు చెందిన కౌన్సిలర్లు ఆశెట్టి నాగ దుర్గా, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, పడాల శ్రీదేవి,మాజీ కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు, పడాల నానాజీ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

ఇంటర్ పరీక్షకు 72మంది గైర్హాజరు

ప్రజాశక్తి ముమ్మిడివరం

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫిజిక్స్, మరియు ఎకనామిక్స్ పరీక్షకు 72 మంది గైర్హాజరయ్యారని పరీక్షల కస్టోడియన్ అధికారి డి.విజయ కుమార్ మంగళవారం తెలిపారు. మండలంలో మూడు పరీక్షా కేంద్రాలైన డా.ఎంజిఆర్ కళాశాల్లో 358 మందికి 331 మంది హాజరు కాగా 27 మంది, తార కళాశాల్లో 238 మందికి 217 మంది హాజరు కాగా 21 మంది, గురుకుల పాఠశాల్లో 298 మందికిగాను 274 మంది హాజరు కాగా 24 మంది గైర్హాజరయ్యారు. వెరసి 72 మంది గైర్హాజరయ్యారని పరీక్షలు ప్రశాం తంగా జరిగాయని తెలిపారు.

17 మంది..

మండపేట రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మంగళవారం జరిగిన ఇంటర్మీ డియట్ మొదటి సంవత్సరం ఫిజిక్స్, ఎకనా మిక్స్ పరీక్షలకు 17 మంది విద్యార్థులు గైరహాజరయ్యారు. పరీక్షలకు 197 మంది హాజరు కావలసి ఉండగా 180 మంది హాజరైనట్లు కళా శాల ప్రిన్సిపల్ డివివిఎన్ఆర్.రెడ్డి తెలిపారు.